విశాలాంధ్ర
విజయనగరం
సోమవారం 30, జూన్ 2025

పుస్తక పఠనంతో విద్యార్థులకు మేలు

విశాలాంధ్ర - తెర్లాం: తెర్లాం శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పుస్తక పఠనం వలన విద్యార్థి, విద్యార్థులకు మేలు జరుగుతుందని స్థానిక గ్రంధాలయాధికారి తెలిపారు. విద్యార్థులచే కథలు పుస్తకాలు, ఇతిహాసాలు, నీతి కథలు, ఆధ్యాత్మిక కథలు చదివించారు. పుస్తక పఠనం చేయడం వలన మంచి విజ్ఞానం వస్తుందని అన్నారు. చిల్డ్రన్స్ క్లబ్‌లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది.

అనధికార లే ఔట్‌లకి అధికారుల అండదండలు

- చెరువు నీరు పోయే దారిలో పైపులైన్లు
- చోద్యం చూస్తున్న అధికారులు
- రైతులకు న్యాయం చేస్తే గాని క్లియరెన్స్ ఇవ్వనని తెగేసి చెప్పిన ఎమ్మార్వో
- చెప్పిన మూడు రోజులకే బదిలీ
- పురుడు పోసుకున్న పుకార్లు

విశాలాంధ్ర - పూసపాటిరేగ: మండలంలో అధికారుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అనధికార లే ఔట్‌లు నిరోధించ లేక తమను తాము కాపాడు కోవటం కోసం నానా తపన పడుతున్నారు. ఇటీవల కాలంలో చోడమ్మ అగ్రహారం పంచాయతీ పరిధిలో చరణ్ లేఔట్ మొదలు పెట్టారు. ఆ లేఔట్‌లో రైతుల పొలాలకు వెళ్ళే బాట కలిపేయటంతో రైతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మండల సర్వేయర్ కొలతలు వేసి రైతులకు న్యాయం చేశారు. అప్పుడే మరో వివాదం తెర పైకి వచ్చింది. పక్కనే ఉన్న అగ్రహారం చెరువు నీరు నిండిన తర్వాత మిగిలిన నీరు మరో చెరువుకు వెళ్లటానికి సహజంగా ఒక కాలవ ఉండేది. అది రికార్డులో నమోదు కాక పోయినప్పటికీ అది ఆ స్థలంలో ఉండేది. అది కచ్చితంగా ఉండాలి లేకపోతే చెరువు నిండిన తర్వాత చెరువు నీరు పొలాలు మీదకు వెళ్ళి తరువాత ఊరిలోకి వెళ్లే ప్రమాదం ఉందని గుర్తించిన అప్పటి తహశీల్దార్ తాడి గోవిందరావు ఆ చెరువు నీరు వెళ్ళే మార్గం చేసి ఇస్తే కానీ లే ఔట్‌కు అనుమతి ఇవ్వనని చెప్పేశారు. అప్పటికే లే ఔట్ వారు ఆ కాలవ బదులుగా కిందనుంచి సిమెంట్ పైపు లైన్ వేసి దానిపై మొక్కలు నాటి ఉమ్ము తడి పని చేశారు. ఆ పైపులో ఏదైనా అడ్డు పడితే దానిని రిపేర్ చేయకుండా కప్పివేయవచ్చు అని అప్పటికి లే ఔట్‌కు అనుమతులు వచ్చి అమ్మకాలు అయిపోతే వారి తరువాత స్థలాలు కొనుకున్న వారు ఈ సమస్యను అనుభవించాలి అని గ్రహించిన తహశీల్దార్ అనుమతికి నిరాకరించారు. నిజాయితీపరుడు అన్నీ ఆలోచించే పనిచేసే వాడు అయినా తహశీల్దార్ ఏ విధంగా కూడా లొంగకపోవడంతో లే ఔట్ యజమానులు తమ పరపతిని ఉపయోగించి వెంటనే బదిలీ చేయించారని స్థానికులు చెప్పుకుంటున్నారు. బదిలీ అనుకున్న విధంగా జరిగిందా లేక సాధారణంగా జరిగిందా అనేది మాత్రం సమాధానం లేని ప్రశ్న ఐతే మండలంలో ఒక ఆచారం ఉంది. అనుకూలంగా ఉన్న అధికారులు అక్రమ దారులకు వెనక ఉండి తమకు ఏమి తెలియదు అన్నట్టు నడిపించటానికి ఏదైనా రెండు లేదా మూడు రోజులు సెలవులు వచ్చే సమయం లో కానీ ఏదైనా పై స్థాయి కార్యక్రమంలో పై అధికారులు వేరే వైపు చూడలేని పరిస్థితి ఉన్నపుడు గుట్టు చప్పుడు లేకుండా పని పూర్తి చేసి తర్వాత మాకు తెలీకుండా చేసేశారు అని తప్పించుకొనే ఆనవాయితీ ఎప్పటినుంచో కొనసాగుతుంది. ఐతే ఈ లే ఔట్ విషయంలో కూడా అదే విధానాన్ని అనుసరించారు. అనుమతి ఇవ్వని తహశీల్దార్ బదిలీపై వెళ్లగానే మిగిలిన అధికారులు యోగా ఆంధ్ర డ్యూటీలో ఉన్న సమయంలో మట్టి రోడ్డు ఫామ్ చేసి లే ఔట్‌ను రాళ్ళను వేసి అమ్మకానికి అనువుగా తయారు చేసుకున్నారు. ఇదంతా మండల డవలప్‌మెంట్ అధికారి, విలేజ్ సెక్రటరీలకు తెలీకుండా జరగ లేదని ప్రజలు భావిస్తున్నారు. ఎవరైనా చిన్న జెసిబితో పని చేసినా ఊరందరికీ తెలిసి పోతుంది కానీ నెల రోజులుగా జాతీయ రహదారి పక్కన పని చేస్తుంటే మాకు తెలియదు అంటున్నారు అంటే ఏ స్థాయిలో మేనేజ్ చేశారో అర్ధమవుతుంది. లే ఔట్ ప్లాట్స్ అమ్ముకునేందుకు అనువుగా తయారు అయ్యే వరకు అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇందులో జాతీయ రహదారికి సంబంధించి కాలవ నుంచి మూడు మీటర్లు వదిలి లేఔట్ పనులు జరగాలి కానీ ఆ స్థలంలో పైపు లైన్ వేసి దాని పై మొక్కలు వేసి వాళ్లను మేనేజ్ చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక మండల అధికారి రాధికను వివరణ అడగగా ఆది అనధికార లే ఔట్ అని దానిలో ప్లాట్స్ కొనుకునే వారే చూసుకొని కొనాలి అని సమాధానం ఇవ్వడం అనేక అనుమానాలకు తావు ఇస్తుంది.

సొసైటీ పదవులు దక్కేదెవరికి..?

రెండు పిఎసిఎస్‌లకు త్వరలోనే నామినేటెడ్ పదవులు
పెరుగుతున్న ఆశావహుల సంఖ్య

విశాలాంధ్ర - జామి: ఆలస్యం అమృతం విషం అన్నారు పెద్దలు.. ప్రస్తుతం మండలంలోని ప్రాధమిక సహకార సంఘాలకు అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి సర్కార్ నామినేటెడ్ పదవులను కేటాయించకపోవడంతో ఏడాది పాలన ముగిసింది. తాజాగా పదవుల పందేరం అనే సమయంలో మరో 40రోజులు ఇన్‌చార్జి పాలన విధించారు. తాజాగా మండలంలోని రెండు సొసైటీలు అన్నంరాజుపేట, జామి సొసైటీలకు గతంలో ఒకరిద్దరి పేర్లు వినిపించినా నేడు ఆశావహుల సంఖ్య పెరుగుతోందని సమాచారం. సొసైటీకి సంభందించి ఒక చైర్మన్ ఇద్దరు డైరక్టర్‌లను త్రిసభ్య కమిటీగా నియమిస్తారు. అందులో భాగంగా జామి సొసైటీకి మాజీ మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్న రెడ్డిపైడిబాబు, గనివాడ ఎర్నాయుడు పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే విజినిగిరికి చెందిన కొమ్మినేని శ్రీను, భీమసింగికి చెందిన దనియాల పైడిరాజు సైతం ఆశావహుల జాబితాలో ఉన్నారు. ప్రస్తుతం ఎతరపైకి కనిపించే పేర్లు ఇవే కానీ తెరవెనుక అనేకమంది మంతనాలు జరుపుతున్నారు. ఇక అన్నంరాజుపేట సొసైటీకి ప్రధానంగా అదే గ్రామానికి చెందిన సీనియర్ నేత ఎన్నింటి అప్పలరాజు, మరో నాయకుడు ముకుంద శ్రీనులు పోటీ జాబితాలో ఉన్నారు. వీరు కాకుండా కుమరాం గ్రామానికి చెందిన జాగరపు వేణు సైతం ఈపదవి రేసులో ఉన్నట్లు సమాచారం. దీంతో రోజురోజుకూ ఆశావహుల జాబితా పెరుగుతోంది. ప్రస్తుతం ఎటువంటి పదవులు లేకపోవడంతో నేతలు ఆయా పదవులకోసం ఆశపడుతున్నారని తెలుస్తోంది. ఇవన్నీ కాకుండా కూటమి ధర్మం ప్రకారం సొసైటీలలోజనసేన, బీజేపీలకు డైరక్టర్ పోస్టులను కేటాయిస్తారా .. లేదా అనేది చూడాల్సి వుంది. ఆగస్టు నెలాఖరునాటికి పూర్తిగా పదవుల జాబితా ఖరారు అవుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు.

మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య
ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - వేపాడ: తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణమని ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులకు తావు లేదన్నారు. ప్రజలు, సమాజం ఇలాంటివి ఎప్పటికి ఆమోదించరని, మహా న్యూస్ టీవీపై దాడి చేసినవారిపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. మహా న్యూస్ యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నానని అన్నారు. ఇటువంటి దాడులను పార్టీలకతీతంగా అందరూ ఖండించాలని ఆమె అన్నారు.

వంతెనపై నుంచి లారీ బోల్తా

విశాలాంధ్ర -జామి: మండలంలోని అలమండ సమీపంలో గెడ్డపై ఉన్న వంతెన మీదనుంచి ఓలారీ అదుపుతప్పి బోల్తా పడింది. విజయనగరం నుంచి ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్‌కు స్క్రాప్ లోడుతో వెళుతున్న లారీ వంతెన వద్దకు వచ్చే సరికి అదుపుతప్పింది. వంతెన పైనుంచి బోల్తా పడింది. ఈసమయంలో లారీలో ఉన్న డ్రైవర్‌కు, క్లీనర్‌కు ఎటువంటి ప్రమాదం జరుగులేదు. వారు ప్రాణాలతో బైటపడ్డారు.

ప్రమాణ స్వీకార సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గజపతినగరం: అన్నదాతలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పివివి గోపాలరాజు అన్నారు. ఆదివారం గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోమవారం ఉదయం 9:34 నిమిషాలకు ఆయనతోపాటు 15 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్, అశోక్ గజపతిరాజు, జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున తో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, మాజీ జడ్పిటిసి మక్కువ శ్రీధర్, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, టిడిపి నాయకులు రాపాక అచ్చం నాయుడు, జి గోవింద రావు, వివి ప్రదీప్ కుమార్, లంక చిన్ననాయుడు, కోరాడ కృష్ణ, బొడ్డు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ టీడీపీలో కిమిడి

విశాలాంధ్ర - చీపురుపల్లి: సుపరిపాలనలో తొలి అడుగు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ" కార్యక్రమంలో విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, విజయనగరం జిల్లా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున జిల్లాలో గల పలు అంశాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే జిల్లాలో పార్టీ పరిస్థితిపై సమీక్షించారు.

జిందాల్ పోరాటంలో పాల్గొంటే భార్యాబిడ్డలను చంపేస్తామంటున్నారు

జిందాల్ నిర్వాసితుడిపై ఆగంతుకుల దాడి
ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన కుటుంబ సభ్యులు
పరామర్శించిన ఎమ్మెల్సీ ఎంపీపీ వైస్ ఎంపీపీ సహచర జిందాల్ నిర్వాసితులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ జిందాల్ కార్యాలయం సమీపంలో.. తమకు జిందాల్ సంస్థ న్యాయం చేయాలని గడిచిన వారం రోజులుగా పోరాటంలో పాల్గొంటున్న ముసిడిపల్లి గ్రామానికి చెందిన ముత్యాల సన్యాసిరావుపై అర్ధరాత్రి అగంతుకులు దాడికి పాల్పడ్డారు. ఈ విషయంపై ఆదివారం బాధితుడు అతని కుటుంబ సభ్యులు శృంగవరపుకోట ప్రభుత్వ ఆసుపత్రిలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాను శనివారం సాయంత్రం జిందాల్ పై చేస్తున్న న్యాయ పోరాటంలో భాగంగా విశాఖపట్నంలో న్యాయవాదిని కలిసేందుకు వెళ్లామని తెలిపారు. తిరిగి బొడ్డవర గ్రామానికి చేరుకునేసరికి రాత్రి 12 గంటలు అయ్యిందన్నారు. ఈ సమయంలో తన ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా జిందాల్ కార్యాలయంకు కొద్దిపాటి దూరంలో ముగ్గురు వ్యక్తులు తన బండిని ఆపారని బండి తాళాలు తీసుకొని తనను విచక్షణారహితంగా కొట్టారని తెలిపాడు. దీంతోపాటు ఆ వ్యక్తులు నువ్వు జిందాల్ పోరాటంలో పాల్గొంటే నీ అంత చూస్తామని నీతో పాటు నీ భార్యాభర్తలను చంపేస్తామని బెదిరించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ పోరాటం లో తమకు అండగా ఉన్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజును కూడా లేపేస్తామని చెప్పడంతో పాటు రాయలేని భాషలో దూషించారని వాపోయాడు. తనపై దాడి జరిగిన విషయంపై ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించడంతోపాటు జిల్లా కలెక్టర్ జిల్లా మంత్రి వంగలపాటి అనిత విచారణ చేయించాలని కోరారు. హక్కుల కోసం పోరాడుతుంటే ఈ రకంగా దాడి చేయడం తమను భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఎంపీపీ సోమేశ్వరరావు వైస్ ఎంపీపీ సుధారాజు నాలుగు పంచాయతీల జిందాల్ నిర్వాసితులు నాలుగు గ్రామాల ప్రజాప్రతినిధులు పెద్దలు ఆసుపత్రికి చేరుకొని సన్యాసిరావుని పరామర్శించారు. ఈ సంఘటనపై ఎస్సై గంగరాజు ఆసుపత్రికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ దాడి కట్టలపై పూర్తి విచారణ చేసి దోషులను శిక్షించాలని అంత ముక్తకంఠంతో కోరారు.

భారీగా జనసేనలో చేరికలు

విశాలాంధ్ర - భోగాపురం: మండలలో ముక్కాం గ్రామం నుంచి వైసీపీ సీనియర్ నాయకులు వాసుపల్లి దాసు, అనంత్, సొసైటీ అధ్యక్షుడు మైలపల్లి ధనరాజ్‌తోపాటు సుమారు 40 కుటుంబాల నుంచి 80 మంది వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారికి నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం భోగాపురం మండల కోఆర్డినేటర్ పల్లంట్ల జగదీష్, సీనియర్ నాయకులు పడాల శ్రీనివాస్, గూడువువలస సర్పంచ్ మట్ట అయ్యప్ప రెడ్డి, ముక్కాం జనసేన నాయకుడు జీకే పాల్గొన్నారు.

మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - బొబ్బిలి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాజీ సైనికులు సమస్యలు పరిష్కారం చేయాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మరడ రామినాయుడు డిమాండ్ చేశారు. అధ్యక్షులు రేవళ్ళ కిరణకుమార్ పర్యవేక్షణలో ఆదివారం పాత కోటలో గల సంఘం కార్యాలయంలో మాజీ సైనికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేశారు.మాజీ సైనికులకు ఇంతవరకు ఇళ్ల స్థలాలు కానీ, ఉపాధి అవకాశాలు కానీ ప్రభుత్వం నుండి అందడం లేదని తెలిపారు. జిల్లా సైనిక అధికారి ద్వారా మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేద్దామని సూచించారు. దేశం కోసం జీవితాలను త్యాగం చేసిన సైని కుటుంబాలకు సహకారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రెడ్డి రామకృష్ణ, కార్యవాక కార్యదర్శి ఎస్ఆర్ మోహన్‌రావు, ట్రెజరర్ శర్మ, బొబ్బిలి మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యతరగతి మందహాసం పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: అరసం విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మధ్యతరగతి మందహాసం బెహరా వెంకట సుబ్బారావు సర్వ సభ్య రచనల సభ విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలిగొట్ల సన్యాసిరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుభాషా గ్రంధకర్త డా. వి.వి.వి.రమణ మాట్లాడుతూ మధ్యతరగతి గాథలు, వ్యధలను స్వయంగా పరిశీలించి అనుభవించి రాసిన గొప్ప రచయిత బెహరా సుబ్బారావు అని ప్రశంసించారు. ఆయన 30 సంవత్సరాలు క్రితం రాసిన కథలైనా నేటికీ నిత్య నూతనంగా మన జీవితాలలో జరుగుతున్న అనేక సంఘటనల సమాహారం అని విశిష్ట అతిథి వ్యంగ్య కథల రచయిత డా. కొచ్చర్లకోట జగదీష్ పేర్కొన్నారు. ప్రముఖ జర్నలిస్టు కె.ఎస్.ఎస్.బాపూజీ కథలపై సమీక్ష చేస్తూ సునిశితమైన హాస్యాన్ని కథలలో జోడిస్తూ తను చెప్పవలసిన విషయాన్ని సున్నితంగా చెబుతూ ప్రతి కథకి గొప్ప కొసమెరుపులు ఇచ్చారని అన్నారు. పుస్తక సంపాదకులు సుబ్బారావు కుమారుడు బిఎస్ఎన్ మూర్తి నాన్న కథలు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సామాజిక చైతన్యానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. అరసం అధ్యక్షులు జీఎస్ చలం ప్రముఖ కవి రచయిత రాజోలు నుంచి విచ్చేసిన ఎమ్మెస్ సూర్యనారాయణ సుబ్బారావు కథలు మీద సమగ్రమైన విమర్శ రావాలని, ప్రముఖ విశ్వవిద్యాలయాలలో పరిశోధన జరగాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నాల బాలకృష్ణ సభా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విజయనగరం జిల్లా మాండలికానికి పెద్దపీట వేసి తన రచనలలో ఉత్తరాంధ్ర యాసభాషను ముందు తరాలకు అందించటానికి గొప్ప రచనలు చేశారని పేర్కొన్నారు. చివరలో సుబ్బారావు జీవిత విశేషాలలతో కూడిన ఆడియో విజువల్ వీడియోలు ప్రదర్శించారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అర్థనగ్న ప్రదర్శన

విశాలాంధ్ర - రాజాం: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు గత 54 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న సమస్యలు పరిష్కారం చేయకపోవడాన్ని నిరసిస్తూ రాజాం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ గౌరవ అధ్యక్షులు సిహెచ్ రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 54 రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ద్వారానే స్పష్టంగా కనబడుతుందని, ప్రజలకు అత్యవసర సేవలు అయినటువంటి కరెంటు మంచినీరు అందక రాష్ట్రవ్యాప్తంగా అనేక మున్సిపల్ పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న కూడా ప్రభుత్వం కార్మికుల సమ్మె పరిష్కారానికి ప్రయత్నం చేయకపోవడం సరైనది కాదని ఇప్పటికే యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా రెండు సార్లు కిలో విజయవాడ చలో సిడిఎంఎ ఆఫీస్ ముట్టడి వంటి కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరైంది కాదని చర్చలు జరుపుతామని చెప్పి వాయిదాలు వేస్తూ సమెను జఠిలం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సమస్యల పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయని అటువంటి పరిస్థితులు రాకుండా తక్షణమే సమస్యల పరిష్కారం చేసే కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు హరిబాబు, అనిల్, మరియదాసు, కృష్ణ, గణపతి, భాస్క రావు,మోహన్, రామకృష్ణ, ప్రసన లక్ష్మి,శారద, ఆశలత, సత్యనారాయణ, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

భూముల ఆక్రమణదారులపై సహించేది లేదు

విశాలాంధ్ర ప్రత్యేక ఇంటర్వ్యూలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: దేవాదాయ భూములను పరిరక్షించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, భూములు ఆక్రమణదారులపై సహించేది లేదని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కే.శిరీష అన్నారు. విశాలాంధ్ర ప్రతినిధితో ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు.

ప్రశ్న: దేవాదాయ భూములను పరిరక్షించేందుకు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు.

జవాబు: జిల్లావ్యాప్తంగా 11,600 ఎకరాలు 311 దేవాలయాలకు సంబంధించిన భూములు ఉన్నాయని ఇప్పటివరకు భూములు అక్రమదారులపై ఆక్ట్ 36, 2023 ప్రకారం నోటీసులు ఇస్తున్నాం. మరికొంత భూమి కోర్టు పరిధిలో ఉంది దానిపై కూడా అధికారులతో సమీక్ష జరుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లో దేవాదాయ భూముల అక్రమదారులపై ఉపేక్షించలేదు.

ప్రశ్న: జిల్లా వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారా...?

జవాబు: మొత్తం 473 దేవాలయాలలో సీసీ కెమెరాల ప్రక్రియ పూర్తి చేశాం. మిగిలిన దేవాలయాలకు సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి పంపించాం.

ప్రశ్న: దేవాలయాల అభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

జవాబు: దేవాలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నానని దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని దేవాలయాలలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రయత్నం చేస్తాం.

ప్రశ్న: అర్చకుల జీతాలను ఏమైనా పెంచే అవకాశం ఉందా.

జవాబు: ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దేవాదాయ శాఖకు సంబంధించి అర్చకులకు ప్రతినెల జీతం ఇవ్వడం జరుగుతుంది. తదుపరి ఆదేశాల ప్రకారం ప్రభుత్వ నిబంధనల మేరకు జీతాలు ఇస్తాం.

ప్రశ్న: పైడితల్లమ్మ వారి దేవస్థానం విస్తరణ పనులు ఎంతవరకు వచ్చాయి.

జవాబు: ఇదివరకే కోటి 80 లక్షలతో ప్రతిపాదన పంపడం జరిగింది వచ్చిన వెంటనే పనులు ప్రారంభించి వీలైనంత వేగంగా పూర్తి చేస్తాం.

ప్రశ్న: ప్రస్తుతం దేవాలయంలో భోజనం ఏర్పాట్ల పరిస్థితి ఏమిటి ?

జవాబు: పైడితల్లమ్మ వారి దేవాలయం కు సుధీర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆకలితో వెళ్లకుండా దేవస్థానం ఆవరణంలో ప్రతిరోజు సుమారు 250 మందికి సరిపడా భోజన ఏర్పాట్లు చేస్తున్నాం, మంగళవారం సుమారు 400 మందికి సరిపడే ఏర్పాట్లు చేస్తున్నాం. రానున్న కాలంలో భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని వీటిని కూడా పెంచుతాం.

ప్రశ్న: అమ్మవారి దేవాలయంలో పూర్తి స్థాయి మౌలిక వసతులు ఉన్నాయా ?

జవాబు: పైడితల్లమ్మ వారి దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉచిత దర్శనంతోపాటు 50 రూపాయల దర్శనం కూడా ఏర్పాటు చేశాం.

ప్రశ్న: ప్రస్తుతం రథయాత్ర పండగకు ఎటువంటి ఏర్పాటు చేశారు.

జవాబు: శుక్రవారం నుండి ప్రారంభమైన రథయాత్ర ఉత్సవాలు జూలై 5వ తేదీ తిరుగు యాత్రతో ముగుస్తుంది. జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సంతపేట, దాసన్నపేట దేవాలయాల వద్ద అన్ని శాఖల సమన్వయంతో పూర్తిస్థాయి ఏర్పాట్లను చేయడం జరిగింది.

నారుమడులు తయారీలో రైతులు నిమగ్నం

విశాలాంధ్ర, వేపాడ : మండలంలోని వ్యవసాయ రైతాంగం నారుమడులు తయారీలో నిమగ్నమయ్యారు. ఈ ఏడాది ఋతుపవనాలు ముందుగా రావడంతో రైతులు వ్యవసాయ పొలాల్లో నారుమడులు తయారు చేసుకునేందుకు అదును ఇవ్వకపోవడంతో పొలాల్లో నీరు ఎక్కువ ఉన్నందున నేటి వరకు నారుమడులు సిద్ధం కాలేదు.కాగా జూన్ నెల ఆఖరి దశకు చేరడంతో వరి నారు వేసేందుకు కాలం అతీతం కావడం వలన రైతులు నారుమడులు ఆరుతడి దుక్కు దున్ని వరి విత్తనాలు వేసేందుకు అదును ఇవ్వకపోవడంతో విత్తనాలు వేసేందుకు ఆలస్యం అవుతుందని వ్యవసాయ రైతులు దమ్ముపట్టి నారుమడిలో ఉన్న గడ్డిని మహిళలచే తొలగించి వరి విత్తనాలను వేస్తున్నారు.కాగా 20 రోజుల్లో నారు ఎదుగుదలకు వస్తుందని,వరి నాట్లు వేసేందుకు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయుల వితరణ

రూ.30 వేల విలువైన సామాగ్రి అందజేత

విశాలాంధ్ర,వేపాడ : మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 30 వేల విలువైన సామాగ్రిని పాఠశాల ఉపాధ్యాయులు అందజేశారు.ఈ మేరకు బదిలీపై పాఠశాలకు కొత్తగా చేరిన ఉపాధ్యాయులు బంటు శ్రీనివాస రావు, బి. జ్యోతి,గునూరు హరికృష్ణ,ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు గురు పట్టాలు, బి.సత్య రావు,ఎంగంగాభవాని, బి.ఉనీషా, కె.నవీన్ లు, రూ.20వేల విలువైన సామగ్రి 10 కుర్చీ లు,3 పొడవు బెంచీలను విరాళంగా పాఠశాలకు అందజేశారు. అలాగే బదిలీపై సోంపురం జిల్లా పరిషత్ పాఠశాలను విడిచి వెళ్ళిన ఉపాధ్యాయులు ఏం.శ్రీనివాసరావు, ఆతవ రవి శంకర్, ఎం.గౌరీ, టీ. విజయ భవాని పాఠశాల విద్యార్థులకు రూ.10వేల విలువైన పెన్నులు,ఎక్కాల పుస్తకాలు , పెన్సిల్స్ మొదలైన స్టేషనరీ సామగ్రి అందజేశారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిపిఏ రాజు.ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రమాదవశత్తు వాగులో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర(తెర్లాం): మండలంలో స్థానిక ఎస్ ఐ సాగర్ బాబు ఆదివారం తెలిపిన వివరాలు మేరకు జనార్థన వలస గ్రామంలో గుల్లుపల్లి. సత్యాన్నారాయణ అనే వ్యక్తి ఉదయం బహిరభూమి కి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవ శాత్తు వాగులో పడి మర ణించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సాగర్ బాబు విలేకర్ల తో తెలిపారు.

ప్రతీ ఒక్కరు మిద్దె పంటలపై దృష్టి సారించాలి

నగరపాలక కమీషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : ప్రతి ఒక్కరూ మిద్దె పంటలను పెంపొందించే దిశగా కృషి చేయాలని విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపు నిచ్చారు. ఆది వారం హరిత విజయనగరం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆ త్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా మిద్దె పంటల ఆవశ్యకత, సేంద్రీ య ఎరువుల తయారీ గురించి ఆయన విశిధ పరిచారు. హరి త విజయనగరం సభ్యులు ఈ దిశగా చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. 200 మంది ఒక కమి టీగా ఏర్పడి మిద్దెపంటలు, సేంద్రియ ఎరువుల తయారీ విధానంలో చొరవ చూపడం ఆహ్వానించదగ్గ పరిణామం అని అన్నారు. కమిటీ సభ్యులు తడి చెత్తను భద్రపరచుకుని సేంద్రియ ఎరు వులు తయారు చేయడం పర్యావరణానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పొడిచెత్తను మాత్రమే ఇచ్చి తడి చెత్తను తమ వద్దని ఉంచుకొని ఎరువుల తయారీకి వినియోగించడం గొప్ప విషయమని అన్నా రు. తయారు చేసిన సేంద్రియ ఎరువును మిద్దెపంటల కోసం వినియోగించుకోవడం ప్రయోగాత్మక విజ యం అని అభివర్ణించారు. పర్యావరణహితాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ తరహా సేంద్రియ ఎరువుల తయారీ, మిద్దె పంటల వృద్ధికి కృషి చేయాలన్నారు.ఇదే రీతిన ప్రతి ఒక్కరూ సేంద్రియ ఎరువులను తమ ఇంటి వద్ద తయారు చేసుకుని మిద్దె పంటలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హరిత విజయనగరం కమిటీ అధ్యక్షురాలు ఆదిలక్ష్మి ,బెహరా రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కాలువలలో చెత్తా చెదారాలు తొలగింపు

విశాలాంధ్ర-విజయనగరం : వర్షపు నీరుకి అడ్డంకి లేకుండా కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదా రాలను ప్రజారోగ్య సిబ్బంది తొలగించి వేస్తున్నారు. విజయనగరం నగర పాలక సం స్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది ప్రత్యేక వాహనాలు, బృందాలతో కాలువల్లో చెత్తాచెదారాలను తొలగించి వేస్తున్నారు. ప్రధాన కాలువలలో జెసిబిల సహా యం తోను, చిన్నచిన్న కాలువలలో బాబ్ కార్ట్ వాహనాల ద్వారా ను చెత్తలను తొలగించి వేస్తున్నారు. వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేస్తున్న చర్యల్లో ప్రజ లు కూడా సహకరించాలని కమిషనర్ కోరారు. కాలువల్లో చెత్తాచెదారాలు వేయ కుండా వ్యర్థాలను పాం బోయకుండా చూడాలన్నారు.

జులై 9 దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే.సుబ్బారావమ్మ పిలుపు

విశాలాంధ్ర విజయనగరం టౌన్: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) విజయనగరం 4 వ నగర మహాసభ ఏ. జగన్మోహన్రావు అధ్యక్షతన ఎస్ పి ఆర్ శ్రామిక భవన్, సిఐటియు కార్యాలయం కేఎల్ పురం నందు జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా సిఐటియు అరుణ పతాకాన్ని నగర ఉపాధ్యక్షులు రెడ్డి శంకర్రావు ఆవిష్కరించారు. మహాసభకు ముఖ్య వక్త గా హాజరైన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె సుబ్బారావమ్మ ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఆమె మాట్లాడుతూ కార్మిక వర్గంపై కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున దాడి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాడు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు, యాజమాన్యాలకు అనుకూలంగా 4 కోడ్లు రూపంలో అమలు చేస్తున్నారని, కార్మిక శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.లేబర్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పరిశ్రమల్లో కార్మికులకు భద్రత లేదని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకు ప్రభుత్వ విధానాలే కారణ మన్నారు. 2012 నుంచి కనీస వేతనాల సవరణ జరగలేదని, బోర్డును కూడా వేయలేదు సరి కదా జాతీయ కనీస వేతనం 178 రూపాయలునే అమలు చేస్తామని కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిర్ణయం చేసిందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అంటున్న బిజెపి ప్రభుత్వం, దాన్ని బలపరుస్తున్న ఏపీలో కూటమి ప్రభుత్వం ఒకే రకమైన పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఎందుకు జీతం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. నైట్ షిఫ్ట్ లో మహిళలతో పనికి అనుమతి ఇచ్చిన ప్రభుత్వం వారికి కనీస వేతనం, పని భద్రత, గ్రాట్యూటీ, పెన్షన్ తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటి ఎల్ఐసి పోస్టల్ టెలికం స్టీల్ ప్లాంట్ రైల్వే ఆర్మీ వంటి వ్యవస్థలను పూర్తిగా అమ్మటం, బలహీనపరచడం వల్ల దేశ భద్రతే ప్రమాదంలో పడుతుందన్నారు. ఉపాధి లేక,ధరలు పెరిగి సామాన్యులు విలవిలలాడుతుంటే మోడీ, బాబులు యోగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. పేదరిక నిర్మూలన, ధరలు తగ్గింపు, ఉపాధి కల్పనపై పాలకులు దృష్టి పెట్టాలని కోరుతూ జులై 9న దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు ఒకరోజు సమ్మెకు పిలిపిచ్చాయని, సంఘాలతో నిమిత్తం లేకుండా యావత్ కార్మిక వర్గం ,రైతాంగం సమ్మెలో పాల్గొని ప్రభుత్వాలకు తమ యొక్క నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సురేష్ మాట్లాడుతూ ప్రజలు కార్మికులపై రాజకీయ పార్టీల విధానాలే ప్రభావం చూపుతున్నాయని, 8 గంటల పని దినాన్ని 10 గంటలకు కూటమి ప్రభుత్వం పెంచితే, దానిపై వైసిపి పల్లెత్తు మాట్లాడకపోవడం వారి వర్గ దృక్పథానికి నిదర్శనమని, కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు నగర కార్యదర్శి ప్రవేశపెట్టిన రిపోర్టును మహాసభ ఆమోదించింది. 18 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్ష కార్యదర్శులుగా ఏ. జగన్మోహన్రావు, బి.రమణ, కోశాధి, కారిగా యూఎస్ రవికుమార్, ఉపాధ్యక్షులుగా రెడ్డి శంకర్రావు, సహాయ కార్యదర్శిలుగా కే .ప్రభ, ఎస్ రామనాయుడు, కమిటీ సభ్యులుగా మహాలక్ష్మి, బి భాస్కరరావు, సునీత, స్వప్న, నందిని, సురేష్, అ ప్పారావు, సత్యం ,సురేష్ ,రాజు, లక్ష్మీ, ఎన్నికయ్యారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు రెడ్డి శంకర్రావు మాట్లాడుతూ విజయనగరం పట్టణంలో కార్మిక వర్గ సమస్యల మీద పోరాడే బలమైన శక్తిగా సిఐటియు విస్తరణకు నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఏరులై పారుతున్న మద్యం- పట్టించుకోని యంత్రాంగం

విశాలాంధ్ర, చీపురుపల్లి : చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా మద్యం ఏరులై పారుతున్నప్పటికీ సంబంధిత యంత్రాంగం ఏం చేస్తుంది అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహణ, అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కన్నెత్తి చూడడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. కూటమి పాలనలో బెల్టు షాపుల నిర్వహణకు పూర్తిగా నిషేధిస్తామంటూ పాలకులు ప్రభుత్వం ప్రకటనలు గుప్పిం చినప్పటికీ ప్రకటనలు కేవలం ఊకదంపుడు ఉపన్యాసాలకే పరి మితం అయ్యాయి అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. కూటమి పాలన ప్రభుత్వం ప్రారంభం నుండే గ్రామాల వారీగా బెల్టు షాపుల నిర్వహణకు అధికారికంగా వేలంపాటలు నిర్వహించి గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులను నిర్వహిస్తున్నారని గ్రామాల వారీగా పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుడి బడి తేడా లేకుండా సమీప ప్రాంతాల్లోనే మద్యం అమ్మకాలు జరుగుతు న్నట్టు స్థానికంగా పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్థ రాత్రి వేళయినా అత్యవసర మందులు దొరకకపోయినా మద్యం మాత్రం నిత్యవసరం సరఫరా జరుగుతుంది అంటూ దీని కారణంగా తమ జీవితాలు నాశనం అవుతున్నాయంటూ పలు కుటుంబాల మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో సిండికేట్ వ్యాపారులు వెచ్చలవిడిగా రాత్రి వేళల్లో మద్యాన్ని సరఫరా చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు అంటూ పలు ఆరోపిస్తున్నారు. మద్యం షాపులలో పరిమితిగా మద్యం అమ్మకాలను అధికారికంగా రికార్డు చూపిస్తూ విచ్చలవిడిగా రాత్రి వేళల్లో నచ్చిన షాపులకు మధ్యన్ని సరఫరా చేస్తూ మద్యం షాపుల నిర్వాహకులు యదేచ్ఛగా అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకు ఇటువంటి అక్రమ వ్యాపారాలు జరగడం పట్ల స్థానికంగా పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో ప్రభుత్వ మద్యం షాపుల ద్వారా ఇటువంటి వ్యాపారాలు కట్టడి అయినప్పటికీ కూటమి ప్రభుత్వం పాలన అనంతరం రాత్రి వేళల్లో మద్యం షాపుల నిర్వాహకులు యదేచిగా బెల్ట్ షాపులకు మధ్యాహ్న సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణీత ధరల కంటే 50 నుంచి 70 రూపాయల వరకు ఎక్కువ శాతాన్ని అమ్ముకుంటూ అక్రమ మద్యం వ్యాపారులు యదేచ్ఛగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కళ్ళు మూసుకుంటూ వారి వ్యాపారాలకు మద్దతు పలుకు తు న్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ వ్యాపారాలపై సమాచారం ఇవ్వాలి అంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఆ ప్రకటనలు కేవలం ఊకదంపుడు ప్రకటనగానే మిగిలాయంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తులను గోప్యంగా ఉంచాం అంటూ సంబంధిత అధికారులు ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఫిర్యాదు చేసిన వ్యక్తుల సమాచారాన్ని యదేచ్ఛగా సంబంధిత అధికారులు అక్రమ వ్యాపా రాలకు బట్టబయలు చేస్తూ సమాచారాన్ని అందించడం వలన గ్రామాల వారీగా పలుచోట్ల ఉద్రిక్త వాతావరణం నెలకొం టున్నాయి. ఈ నేప థ్యంలో అధికారులు మీరు పట్టించుకుం టారా స్వచ్ఛందంగా మమ్మల్ని మీ విధులను నిర్వహించ మంటారా అంటూ గ్రామాల వారిగా కొంత మంది యువత సిద్ధం కావడం పట్ల చీపురుపల్లి మండలంలో ఎక్సైజ్ సర్కిల్ పరిధిని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ పార్టీలుగా వేరు వేరుగా వారి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నప్పటికీ మద్యం వ్యాపారానికి సంబంధించి అన్ని పార్టీలు ఒకటై సిం డికేట్గా వ్యాపారం కొనసాగిస్తూ ఇటు వంటి అక్రమాలకు అయినా అందరం ఒకటే పాల్పడండి అంటూ నినాదం చేయడంతో చీపు రుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో యదేచ్ఛగా అక్రమ మద్యం వ్యాపారం నిత్యం కొనసాగు తుందంటూ పరువు కుటుంబీకులు ఆం దోళన వ్యక్తం చేస్తు న్నారు. ఎన్నికల సమయాల్లో ఒక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చి మా ఓట్లు దొండుకున్న నాయకుల్లారా మా కుటుం బాలకు న్యాయం చేయండి అంటూ పలు కుటుంబాలు నాయకులకు మొరపెట్టుకుంటున్నారు.

యువతకు ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: కోండ్రు జగదీష్

విశాలాంధ్ర.రాజాం. మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సూచనల మేరకు రాజాం భాష్యం స్కూల్ లో ఆదివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోండ్రు జగదీష్ ఆధ్వర్యంలో ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో 'మెగా జాబ్ మేళా' ను భాష్యం స్కూల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంకు 29 బహుళ జాతి కంపెనీ ప్రతినిధులు హాజరు అయ్యారు,ఈ సందర్భంగా కోండ్రు జగదీష్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి నిరుద్యోగ యువతకు 'మెగా జాబ్ మేళా' మంచి అవకాశం కల్పిస్తుందని అన్నారు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తుంద న్నారు.పదో తరగతి, ఇంటర్మీడియట్ ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు రాష్ట్రంలో లక్షలాది మంది ఉన్నా రని, నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పిం చేం దుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్న ట్లు తెలిపారు. మెగా జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యు వత అందిపుచ్చుకో వాలన్నారు రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాల న్నా రు. రాబోయే ఈ నాలు గేళ్లలో 20లక్షల ఉద్యోగా లు కల్పించేందుకు ము ఖ్యమంత్రి చంద్రబాబు ,లోకేష్ కృషి చేస్తున్నారని కోండ్రు జగదీష్ పేర్కొన్నారు.ఈ మెగా జాబ్ మేళ కు 1155 మం ది అభ్యర్థులు హాజరు అయ్యా రు,వీరిలో పలు కంపెనీలకు 462 మంది ఉద్యోగాలకు ఎం పికయ్యారు. మరొక 65 మంది తదు పరి రౌండ్కు ఎంపిక కావడం జరిగిందన్నారు.ఈ 'మెగాజాబ్ మేళా' ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ..10 వేలు నుండి రూ..25వేల వరకు ఇవ్వటం జరుగుతుందని ఏ.పి. ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్య అభివృద్ధి అది. కారి జి.ప్రశాంత్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ అధికారులు తెలు గు దేశం పార్టీ రాజాం టౌన్ అధ్యక్షులు నంది సూర్య ప్రకాశ రావురావు,గురవాణ నారాయణ రావు, పిన్నింటీ మోహన రావు, దుప్పల పూడి శ్రీను, శాసపు రమేష్ కుమార్, లచ్చు భుక్త కృష్ణమూర్తి, ముగడ శ్రీను వాసరావు,పిల్లా సత్యం నాయుడు, వల్లూరి గణేష్, గన్ను రమేష్,శ్రీను, చల్లా భుజంగ రావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమర్థవంతమైన నాయకులను తయారు చేస్తాం

ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా వైసీపీ ముందు ఉంటుంది.

మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : రానున్న కాలంలో సమర్థవంతమైన నాయకుల ను తయారు చేస్తామని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని అనుబంధ విభాగాలప్రక్రియ పూర్తి చేస్తామని ప్రజలకు ఏ సమయంలో ఎటువంటి సమస్య వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ముఖ్య నాయకులు సమావేశం లో అనేక అంశములపై చర్చించడం జరిగిందన్నారు. సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చారో చెప్పాలన్నారు. నమ్మశక్యం కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టే ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో ప్రజలకు నెరవేర్చలేదన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం చంద్రబాబుకు కొత్త కాదన్నారు అధికారం పూర్తి చేసి సంవత్సరం అయినప్పటికీ ఒక పెన్ష న్లు తప్ప ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో నెరవేర్చ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలంతా అనేక ఇబ్బందులకు గురి అవు తున్నారన్నారు . ఇటీవల కాలంలో అమ్మకు వందనం ఇవ్వడం జరిగిందని అది కూడా పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వైసిపి నాయకులపై తప్పుడు కేసులు పెట్టడంపై ఆసక్తి చూపుతున్నారే తప్ప ప్రజా సంక్షేమ పథకాలపై ఎటువంటి దృష్టి సారించలేదన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ , అమ్మకు వందనం, పెన్షన్లు, ఇటువంటి ప్రభుత్వ పథకాలకు అనేక కారణాలతో ఎంతోమంది లబ్ధిదారులకు ఇవ్వడం లేదన్నారు. ప్రజలకు ఎప్పుడు ఎటువంటి సమస్య వచ్చినా వైసిపి ముందుంటుందన్నారు రానున్న కాలంలో జిల్లా వైసిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజేష్, రంగా, లక్ష్మణరావు రామకృష్ణ, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు

మీడియా సంస్థలపై దాడులు దురదృష్టకరం

విశాలాంధ్ర. రాజాం. మహాన్యూస్ కేంద్ర కార్యాల యం పై అల్లరి మూకలు దాడిని ఖండిస్తూ రాజాం ప్రెస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. రాజాం ప్రెస్ క్లబ్ ప్రాంగణం నుండి అంబేద్కర్ కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వా మ్యంలో మీడియా పాత్ర గొప్పదని ప్రజాప్రతి నిధు లు అరాచకాలను ప్రజలు తెలియజేస్తే మీడియా సంస్థలపై దాడులకు ఎగబడతారా అంటూ జర్న లిస్ట్లు ప్రశ్నించారు. తక్షణమే బిఆర్ఎస్ మహా న్యూస్కి క్షమాపణ చెప్పాలని లేదంటే ఈ చర్యల ను నిరసిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా నిరసనలు చెప్పడతామని రాజాం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తరపున డి మాండ్ చేశారు.

మూడు రోజుల్లో బకాయి ఉన్నా జీతాలు ఇవ్వకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తాం

బాడంగి మండలం సిఐటియు కార్యదర్శి ఏ.సురేష్

విశాలాంధ్ర బాడంగి : గ్రామాల పరిశుభ్రతం కోసం పని చేసే గ్రీన్ అంబాసిడర్కు. మూడు రోజుల్లో జీతాలు ఇవ్వకపోతే సచివాలయాలను ముట్టడి చేస్తామని సిఐటియు కార్యదర్శి సురేష్ పేర్కొన్నారు. సందర్భంగా వాడాడ గ్రీన్ అంబాసిడర్లతో కలిపి పత్రిక విలేకరులతో సిఐటియు బాడంగి మండల కార్యదర్శి ఏ.సురేష్ ఆదివారం మాట్లాడుతూ గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల యొక్క ప్రాణాలు అనారోగ్య పాలవకుండా కాపాడుతున్న గ్రీన్ అంబాసిడర్స్కు 18 మాసాలు నుండి జీతాలు ఇవ్వకపోవడం చాలా అన్యాయం అన్నారు. జీతాలు నెల నెల పడకపోవడం వలన అప్పులోడి కుటుంబ పోషణ చేస్తున్నారు అప్పులు ఇచ్చినవాళ్లు ఇంటికి వచ్చి గొడవ పెడుతున్నారని దానివలన గ్రీన్ అంబాసిడర్స్ చేసేదిలేక ఇబ్బందులు గురవుతున్నారని ఆయన అన్నారు .పెద్ద గ్రామం కావున ప్రభుత్వం నుంచి అనేక రకాలుగా లక్షలు రూపాయలు నిధులు వస్తున్న సరే గ్రీన్ అంబాసిడర్స్ కు జీతాలకు ఇవ్వక పోవడం అన్యాయమన్నారు. .కొద్దిరోజుల క్రితం జనరల్ ఫండ్ ఇంటి పన్ను రూపంలో వచ్చినప్పటికీ నిధుల్లో గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు ఇవ్వాలని అధికారులకి అడిగిన ఇప్పటివరకు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికైనా గ్రామాన్ని శుభ్రం చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కు బకాయి ఉన్న జీతాలు మొత్తం వెంటనే ఇవ్వకపోతే స్థానిక సచివాలయానికి తాళం వేసి ముట్టడిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు .తర్వాత ఏమి జరిగినా పూర్తి బాధ్యత ప్రభుత్వాందే అని ఆయన అన్నారు.

జువైనల్ గ్లకోమాకు అరుదైన చికిత్సతో

కంటి చూపు అందించిన డాక్టర్ కేవీ అప్పారావు

విశాలాంధ్ర - బొబ్బిలి : గ్లకోమా సోకి కంటి చూపుకు దూరమవుతున్న సంగి అనే యువతి విశాఖ తదితర ప్రాంతాలలో అనేక కంటి ఆసుపత్రులకు తిరిగినప్పటికీ ఎక్కడా ఆమెకు సరైన చికిత్స లభించలేదని. బొబ్బిలి కంటి ఆసుపత్రిలో ఈ తరహా వ్యాధులకు మంచి చికిత్స లభిస్తోందని తెలుసుకొని వారం రోజుల క్రితం ఇక్కడ ఆసుపత్రిలో చేరింది. ఆమెకు మూడురోజుల క్రితం డాక్టర్ కేవీ అప్పారావు శస్త్రచికిత్స చేసి ఆమె చూపును సుమారు 75 శాతం వరకు కాపాడినట్లు డాక్టర్ అప్పారావు విలేకరులకు తెలిపారు.కంటిచూపును కాపాడగలిగారన్నారు. నేను పూర్తిగా అంధురాలిగా ఉండి పోవాల్సిందేనని అందరూ అన్నారు. అలాంటి భయంకరమైన పరిస్థితి నుంచి డాక్టర్ నన్ను గట్టెక్కించడం నిజంగా నా అదృష్టం. చంటి పిల్లలతో నా భవిష్యత్ జీవితం ఎలా గడుస్తుందా? అని రాత్రింబవళ్లు చింతించిన నాకు ఎంతో ఉపశమనం లభించింది. అని ఆ దంపతులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గ్లకోమాకు చికిత్స లేదన్న ఆపోహను శాస్త్రీయంగా నిరూపిస్తున్న ప్రముఖ కంటి వైద్యనిపుణులు డాక్టర్ కేవీ అప్పారావు మే అన్నారు. గ్లకోమాకు సంబంధించిన అనేక సందేశాలను కూలంకుషంగా వివరించారు. 35 సంవత్సరాలుగా తాను పరిశోధనలతో కూడిన చికిత్సలు చేస్తున్న డాక్టర్ కేవీ అప్పారావుని.. దేశంలో ప్రముఖ కంటివైద్యులంతా ఆశ్చర్యపోయి మెచ్చుకుంటున్నారు.

1961 లో మొదటిసారిగా గ్లకోమాను గుర్తించారు. 1970 నుంచి మరింత విస్తరించింది. అత్యంత క్లిష్టతరమైన సర్జరీగా ఆప్తాలజీ నిపుణులంతా అంగీకరిస్తున్నారు. ఈ శస్త్రచికిత్సల్లో కేవలం 40 శాతం మాత్రమే రేటు ఉందని. చేయి తిరిగిన నిపుణులు మాత్రమే ఈ సర్జరీలను చేయగలరని. ఉత్తరాంధ్ర ప్రాంతంలో వారసత్వ వ్యాధిగా ఇది సంక్రమిస్తుందని. మేనరికపు వివాహాలు కూడా ప్రధానకారణం. నిర్లక్ష్యం చేయడంతో ఈ వ్యాధి ముదురుతుందని. గ్లకోమా సోకిన వారికి ఇక కంటి చూపు ఉండదన్న అపవాదును తాను తొలగించగలిగానని డాక్టర్ అప్పారావు అన్నారు. దీనిని పక్కాగా నిరూపించడంతో 2016లో అమెరికన్ అకాడమీ ఆఫ్ అప్తాలజీ మ్యాగ్జైన్లో కథనాలు ప్రచురితమయ్యాయి. అధిక రక్తపోటు, మధుమేహం, గుండెజబ్బులతో బాధపడేవారికి ఎక్కువగా గ్లకోమా ప్రభావంగా కంటి చూపు పోయే ప్రమాదం ఉంది. ముందుగా గుర్తించగలిగితే కచ్చితంగా శస్త్రచికిత్స ద్వారా నివారణ చేయవచ్చు. గ్లకోమా సోకిన వారికి ఎదురుగా మాత్రమే విజన్ ఉంటుంది. కళ్లకు రెండు వైపులా (పక్కన) కనిపించకుండా పోతుంది. తలనొప్పి, కళ్లు ఎర్రబారిపోవడం వంటివి గ్లకోమా లక్షణాలు. ఒంటి కన్ను వారికి గ్లకోమా సోకినా విజయవంతంగా శస్త్రచికిత్స చేసి చూపును కాపాడిన సందర్భాలు ఉన్నాయి. ఐదేళ్ల లోపు వయస్సు వారికి వచ్చే గ్లకోమా కంజెంటల్ అని, 40 ఏళ్ల లోపు వారికి వచ్చేదానిని జువైనల్ కోమా అంటారన్నారు.

తన 35 ఏళ్ల సర్వీసులో సుమారు ఏడు వేల ఆపరేషన్లను అతి తక్కువ ఖర్చుతో విజయవంతంగా నిర్వహించామని, జాతీయ స్థాయిలో జరిగే పలు సెమినార్లు, కాన్ఫరెన్సుల్లో తన అనుభవాలను వివరిసు ఇప్పుడు వస్తున్న స్పందన చూసి చాలా ఆనందంగా ఉందని డాక్టర్ కేవీ అప్పారావు వ్యాఖ్యానించారు.

నేడు ఏడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలుపుదల

విశాలాంధ్ర బాడంగి : బాడంగి మండల పరిధిలో పినపెంకి సబ్స్టేషన్లో ఆనవరం ఫీడర్లో గ్రామాలు ఆనవ రం, బొత్సవానివలస,అల్లు పాల్తేరు, హెచ్.పాల్తేరు, పాల్తేరు గ్రామాలు లకు ఏడు గంటల పాటు విద్యుత్ సరఫరా సోమవారం నిలుపుదల చేయనున్నామని బొబ్బిలి సబ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆవాల ఆనంతరావు తెలిపారు.. ఆర్ డి ఎస్ ఎస్. పనులు, ట్రాన్స్ఫార్మర్లు, మరమ్మత్తులు ఇన్లైన్ పోల్స్ పనులు చేయడం జరుగుతోందని అన్నారు .కావున ఆయా గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులకు. పూర్తిస్థాయి సహకారాలు అందించాలని ఆయన కోరారు.

విలేఖరి శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన నేతలు

విశాలాంధ్ర , పూసపాటిరేగ :ది భోగాపురం ప్రజాశక్తి విలేఖరి శంకర్ ఇటీవల హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. ఆయన మరణంతో శంకర్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న నేపథ్యంలో పలువురు యువకులు తమ మానవత్వాన్ని చాటుకుంటూ సాయానికి ముందుకొచ్చారు.పూసపాటిరేగ మండలంలోని పేరాపురం గ్రామానికి చెందిన కొలచన రమేష్ ఆదివారం శంకర్ కుటుంబాన్ని పరామర్శించి, వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శంకర్ భార్యకు రూ. 10,000 నగదు సహాయం అందించారు. అంతేగాక, శంకర్ కుమార్తె సాత్విక మరియు కుమారుదు నీహన్ చదువు నిమిత్తం ప్రతి నెలా రూ. 1,000 ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. "ఇది సహాయం కాదు... ఒక విలేఖర్ కొడుకుగా నా బాధ్యత మాత్రమే," అంటూ హృదయాన్ని తాకే మాటలు చెప్పారు. అలాగే, పూసపాటిరేగ మండలంలోని కొప్పెర్ల గ్రామానికి చెందిన బావిశెట్టి నారాయణరావు కూడా స్పందించి, శంకర్ కుటుంబానికి రూ. 10,000 చెక్కు రూపంలో అందజేశారు.ఆపదలో ఉన్న కుటుంబానికి తోడుగా నిలిచిన ఈ యువకులను గ్రామస్తులు, విలే ఖరి వర్గాలు ప్రశంసిస్తున్నాయి. మరిన్ని దాతలు స్పందించి శంకర్ కుటుంబానికి అండగా నిలవాలని పిలుపు పలికారు.ఈ కార్యక్రమంలో కొలచన రమేశ్,బావుశెట్టి నారాయణ రావు, పలువురు విలేకర్లు పాల్గొన్నారు.